# విశ్వాసులు బహుమానం

## The Reward of the Faithful

**పాఠ్యోద్దేశం:** విశ్వాసులైన క్రైస్తవుల కోసం యేసు రాకడను ఆనందదాయకమైన సందర్భంగా చేయు ఆశీర్వాదాలను గుర్తించుట.

## ఉపోద్ఘాతము

*"రాబోవు వాడవు నీవేనా, మేము మరియొకనికొరకు కనిపెట్టవలెనా?* యని (మత్తయి 11:2). యోహాను తన యొక్క చెఱసాల గదిలోనుండి యేసును అడిగినాడు. నిజముగా ఆయనే మెస్సీయ అని యోహానుకు నిరూపించుటకు అవసరమైన సమా చారమును యేసు ఇచ్చిన తరువాత, *"నా విషయమై అభ్యంతరపడనివాడు ధన్యుడు"* అని ఆయన ఉత్తరమిచ్చెను (మత్తయి 11:6). యేసు మనుష్యులందరికీ ఏదో ఒక రీతిలో సీయోనులోని రాయియై యున్నాడు. ఆయన మీదనే మనము మన జీవితము లను కట్టుకొనవలసియున్నది. అట్లుగాక వేరొక చోట కట్టుకొనుటకు ప్రయత్నించిన యెడల ఆయన విషయమై అభ్యంతర పడుదుము. *"మరియు ఈ రాతి మీద పడు వాడు తునకలైపోవును గాని అది ఎవని మీద పడునో వానిని నలిచేయును"* అని యేసు హెచ్చరించెను (మత్తయి 21:44). సీయోను రాయియైన యేసు ఎవరికి అడ్డురాయి ఆయెనో వారి గతిని గూర్చి ముందు పాఠంలో మనము చదివియుంటిమి. మన జీవితములను దేనిపై మనము కట్టుకొనవలసియున్నదో ఆ అమూల్యమైన మూల రాయిగా యిప్పుడు యేసును ఉపయోగించుకొనుచున్న మనకు తీర్పులో లభ్యమౌ ఆశీర్వాదములను గూర్చి ఈ పాఠంలో మనము చదువుకొందము (1 పేతురు 2:4-10).

నిజముగా మానవాళిని దేవుడు రూపొందించిన విధానము ఆయన ఉద్దేశమునకు అనుగుణమైన యెడల, మన పునరుత్థానములో మనము కలిగియుండు అవసరత లనన్నిటిని తీర్పు సంతృప్తి పరచవలసియున్నది. భౌతిక మరణములో విత్తబడిన మన శరీరము పునరుత్థానములో మహిమ శరీరముగా మార్పు చెందునని ఇంతకు మునుపే నేర్చుకొంటిమి (1 కొరింథీ. 15:37). ఉదాహరణకు -మన పునరుత్థాన శరీరములో మన కడుపు ఒక భాగముగా ఉండబోదని మనము నిర్ధారించి యుంటిమి కావున, మనము ఆకలి అను సహజకోరికను కలిగియుండము (1 కొరింథీ. 6:13). మార్మన్ బోధకు, భిన్నముగా పరలోకమందు వివాహములు ఉండబోవుగాన లైంగిక వాంఛ అను సహజ కోరిక ఉండదని మనము నిర్ధారించవలసినది (లూకా 20:34-36). మన శరీర మార్పులో(which will not be affected) మార్పుచెందని సాధన, సాంఘీకీకరణం మరియు భద్రత అను కొన్ని అవసరతలకు సంబంధించిన సహజ కోర్కెలు మన పునరుత్థానము తరువాత విశ్వాసులైన క్రైస్తవులుగా కలిగియుండు సహజ అవసరతలన్నింటిని దేవుడు ఎట్లు సంతృప్తి పరుచునో ఈ పాఠంలో మనము చూచెదము.

## పాఠము

తీర్పు దినమందు సమస్తమును సక్రమముగా మన కొరకు జరుగుటకుపరిశుద్ధాత్మని సహవాసము కలిగినవారమై మనము ఈ లోకమును విడిచి పెట్టవలసి యున్నది. *"మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలోనుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును"* అని రోమా క్రైస్తవులకు పౌలు చెప్పియుండెను (రోమా. 8:11). మన స్వాస్థ్యమునకు పరిశుద్ధాత్ముడు సంచకరువు లేక బజానాయైయున్నాడు (ఎఫెసీ. 1:14). బాప్తిస్మమందు యేసు రక్తము ద్వారా మనము కడుగబడిన తక్షణమే పరిశుద్ధాత్మునితో మన సహవాసము ఆరంభ మాయెను మరియు ఆయన మన భౌతిక లేక ఆత్మీయ మరణ పర్యంతము మనతో నివసించును.

కావున మృతులను లేపు దేవునియందు మనము నమ్మిక యుంచవలసి యున్నది (2 కొరింథీ. 1:9). మన విశ్వాసము మరియు ఓర్పు ఏమనగా *"జీవముగలవాడును సత్యవంతుడు నగు దేవునికి దాసులగుటకును, దేవుడు మృతులలోనుండి, లేపిన యేసు, అనగా రాబోవు ఉగ్రత నుండి మనలను తప్పించుచున్న ఆయన కుమారుడైన యేసు, పరలోకమునుండి వచ్చునని యెదురు చూచుటయైయున్నది"* (1 థెస్స. 1:9,10). సమస్తమును బాగుగానే జరుగుటకు నిశ్చయముచేసుకొనునట్లు మన మరణము తరువాత యుగాంతము వరకు క్రీస్తునందు నిద్రించుటకు మనము అనుమతింప బడుటయే మనకు సహాయము చేయు మొదటి జాడయైయున్నది (1 థెస్స. 4:14). బహుశా మనము ఆ జాడను గుర్తింపక పోవచ్చును. కాని మనము పాతాళలోక సంబంధమైన వేదనలో లేపబడిన యెడల తీర్పులో, మనము సమస్యలో ఉందుము. మనము గనుక హతసాక్షి మరణమును పొందినట్లయితే మనము పరలోకమునకు నేరుగా వెళ్లవచ్చు. ఐదవ ముద్రను విప్పినప్పుడు తమ విశ్వాసము నిమిత్తము వధింప బడిన వారిని యోహాను దేవుని బలిపీఠము క్రింద చూచెను. *"వారు నాథా, సత్య స్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూని వాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలు వేసిరి" (ప్రకటన. 6:10).* యేసు వచ్చినప్పుడు విశ్వాసులైన క్రైస్తవులు మరణించియున్నను, జీవించి యున్నను వారి మార్పు మృతుల పునరుత్థానము తరువాత ఘనమైనదియు, ఆనంద కరమైన కూడికగానుండును (1 థెస్స. 4:15-17; 1 కొరింథీ. 15:51-53). ఈ కూడికలో మనము ఆయన నుండి అవమానముతో దూరముగా వెళ్లము, కాని మనము ఇతర పరిశుద్ధులతో కూడి ఆయనను మహిమపరుస్తూ ఘనపరుస్తాము (1 యోహాను 2:28; 2 థెస్స. 1:10).

క్రీస్తునందు దేవుని కృప మనకిప్పుడు రక్షణను తెచ్చినది. కావున దేవుడు, *"సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్క్రియలయందాశక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనెను"* (తీతు 2:14). తీర్పు దినమందు ఈ క్రియల కొరకు

విశ్వాసులైన క్రైస్తవులకు ప్రతిఫలమియ్యబడును (2 కొరింథీ. 5:10; యోహాను 5:29; రోమా 2:16). మన యొక్క ఆత్మీయ పెరుగుదల ఫలితముగా మనమిప్పుడు చేయుచున్న ఆ మంచి క్రియలను ఆధారముగా చేసికొని మన తీర్పు జరుగును. అందుకొరకు మనము మూడవ పాఠంలో, చదువుకొనిన **OA+T=G,** అను సూత్రము సరిపోవును. మన క్రియలను తీర్పు తీర్చుటకు ఈ సూత్రము ఉపయోగపడును. క్రీస్తునందు నేడు మనము విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నామని అయితే, తీర్పులో మన బహుమానములు మన క్రియ లను ఆధారము చేసికొనియుండునని అర్థము చేసికొనుటకు మనకు కొన్ని మారులు కష్టతరముగా ఉన్నది. తీర్పులో మనబహుమానములను గూర్చిన పఠనమును ముందుకు కొనసాగించక పూర్వము అది ఎట్లు యదార్థమో అర్థము చేసికొందము.

"*బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమ లేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు.*" అని పౌలు చెప్పినప్పుడు పైన మనము చెప్పుకొనిన ఊహను అంగీకరించుచున్నట్లు అగుపించును (1 కొరింథీ. 13:3). మన తీర్పు మన యొక్క ప్రేమలోనున్న నాణ్యతను బట్టి జరుగునని ఈ మాటలను బట్టి మనము నమ్మక తప్పదు. నిజముగా అది అంతే కాని మన శీలమును యేసు విలువ కట్టుటకు మన క్రియలను బట్టియే తీర్పు జరుగవలసియున్నది. మరియొక విధముగా చెప్పవలెనన్న క్రీస్తునందు మనము నేర్చుకొనిన ప్రేమను బట్టి మనము కొన్ని క్రియలు చేయుదుము. ప్రస్తుత కృపయైన క్రీస్తులోని ఆశీర్వాదములు మనము పరిశుద్ధపరచబడు విధానములో పరిశుద్ధాత్ముని యొక్క పని ద్వారా దేవుని ప్రేమను మన హృదయములో కుమ్మరించును (రోమా 5:5). ప్రేమతో కూడిన ఈక్రియలు ప్రతిఫలమును కోరవు. అట్లే "అపకారమును మనస్సులో ఉంచుకొనదు." ఏలయనగా అవి (AGAPE) ప్రేమచే ప్రేరేపింపబడినవి, (1 కొరింథీ. 13:4-8).

యేసు చెప్పిన ఉపమానములో, "గొఱ్ఱెలు" బహుమానము పొందుటకు హేతువైన ఆ మంచి క్రియలను వారు ఎరిగి యుండలేదు అని మనము జ్ఞాపకము చేసికొందుము (మత్తయి 25:34-40). వారి యొక్క నూతన స్వభావమును బట్టి మానవులకు సేవ చేసినవారైనారు (ఎఫెసీ. 4:24). వారి నూతన శీలములో వారు కలిగియుండిన విశ్వాసమును మరియు ప్రేమను వారి క్రియలు బయలుపరచినవి (యాకోబు 2:17). పూర్తిగా స్వార్థపూరిత ఉపదేశములతో జరిగించిన మంచి క్రియలు తీర్పులో మనకు సహాయము చేయజాలవు. 1 కొరింథీ. 13:3లో పౌలు చెప్పిన అసలు విషయమదే. సంక్షేపముగా చెప్పవలెనని, పాపము నుండి మనలను విమోచించి యేసువలె మనలను అభివృద్ధి చెందించుట దేవుని ప్రస్తుత కృపయొక్క ఉద్దేశమై యున్నది. యేసు వలె మనమెంత బాగుగా క్రియలు చేసి యుంటిమో అనుదానిపై మన తీర్పు ఆధారపడి యుండును. "భళా"మంచి దాసుడా అనునది జవాబుయైన యెడల మన యొక్క బహుమానములు ఏమైయుండునో మనమిప్పుడు చూచెదము.

మన యొక్క నూతన జన్మ యొద్ద ఆరంభమైన మన దత్త పుత్రత్వము, మనము మన భౌతిక దేహముల నుండి విమోచింపబడిన పిమ్మట సంపూర్ణమౌను (ఎఫెసీ. 1:3-5; రోమా. 8:23). కుమారత్వమనునది ఒక గొప్పదైనదియు, అద్భుతమైనది యునైన దీవెన అయినప్పటికినీ, అది మనలను మన స్వాస్థ్యము పొందుటకు అనువైన స్థానములో మాత్రమే మనలను ఉంచగలదు. "*కాబట్టి నీవిక దాసుడవుకావు కుమారుడవే, కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు*" అని పౌలు గలతీయ క్రైస్తవులకు చెప్పినాడు (గలతీ. 4:7). "*తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను పాత్రులనుగా చేసిన తండ్రికి మీరు కృతజ్ఞతా స్తుతులు చెల్లింప వలెనని*" కొలస్సయ క్రైస్తవులకు పౌలు చెప్పెను (కొలొస్స. 1:12). అన్యులకు, సువార్త ప్రకటింప వలెనని తన పనిని గూర్చి పౌలు చెప్పినపుడు వారికి ఒక స్వాస్థ్యమును అనుగ్రహించుటకు అతడు అధికారము పొందియున్నానని చెప్పినాడు (అపొ. కార్య. 26:17,18).

అలాగైన విశ్వాసులైన క్రైస్తవుల స్వాస్థ్యమేమైయున్నది? వాస్తవానికి, క్రైస్తవులు రెండు రకాల స్వాస్థ్యములను అనుభవించుచున్నారు. మొదట, అబ్రాహామునకు దేవుడు చేసిన "వాగ్దానమునకు మనము వారసులమైయున్నాము (హెబ్రీ. 6:17). అబ్రాహాము సంతానమై యున్నందున ఇప్పుడు మనము క్రీస్తునందలి ఆశీర్వాదములను అనుభవించుచున్నాము (రోమా. 4:13-16; గలతీ. 3:16-29). ఈ క్రింది లేఖనముల ప్రకారము ఈ ఆశీర్వాదములు యూదులు మరియు అన్యులు అను యిరువురు క్రైస్తవులై "నిత్య జీవమును గూర్చిన నిరీక్షణకు వారసులమగుట"కు ఉపయోగ పడుచున్నవి (తీతు 3:5-7). క్రొత్తనిబంధన అంగీకరించు వారందరి కొరకై ఉన్నది.

> *ఈ హేతువు చేత మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధముల నుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడిన వారు నిత్యమైన స్వాస్థ్యమునుగూర్చిన వాగ్దానమును పొందు నిమిత్తము ఆయన క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైయున్నాడు. హెబ్రీ. 9:15*

అబ్రాహాము కుమారులమైనందున మనమిపుడు పొందిన స్వాస్థ్యము మనము పొందబోవు నిత్య స్వాస్థ్యమునకు సహాయము చేయుచున్నది. మనము దేవుని కుమారులమైయున్నాము. గనుక మన కొరకు ఒక స్వాస్థ్యము కనిపెట్టుచున్నది. "*అక్షయ మైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము పరలోకమందు మన కొరకు భద్రపరచబడియున్నది*" పేతురు చెప్పెను (1 పేతురు 1:4). అపొస్తులుల ద్వారాను, ఇతరులైన మొదటి శతాబ్దపు సువార్తికుల ద్వారా పాప క్షమాపణతో పాటు ఈ స్వాస్థ్యము ప్రకటింపబడినది. విశ్వాసులుగా కొనసాగుటకును కావలసిన అనుకూల ప్రేరణ శక్తిగా ఇది క్రైస్తవులకు సహాయము చేయును. బలవంతులైన క్రైస్తవులమగుటలో సహాయము చేయుటకు ఒక బలమైన అనుకూల ప్రేరణ శక్తి మనకుండుట అత్యంత అవసరము. నిజానికి, పరిశుద్ధాత్మునితో ప్రత్యేకమైన సంబంధమును దేవుడు మనకు

అనుగ్రహించినందున మన స్వాస్థ్యమును మనము పొందియున్నామని గ్రహించుట చాలా ముఖ్యము. పొందబోవు స్వాస్థ్యముతో పాటు మనలను గూర్చిన స్పష్టమైన కాలాంత దృక్పథమును కలిగియుండుట మనకు అవసరము. సమాధి నుండి దేవుడు మనలను విమోచించి మన స్వాస్థ్యమును అనుగ్రహించుననుటకు పరిశుద్ధాత్మునితో మనకున్న సహవాసమే దేవుని నుండి లభించిన సంచకరువుగా పనిచేయును. ఈ క్రింది లేఖనమును ఆలోచింపుము.

> *మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు.*
> *ఎఫెసీ. 1:13, 14*

మనము దేవుని కుమారులమైయున్నందున ఈ క్రింది లేఖనముల ప్రకారం మన రక్షణయను స్వాస్థ్యమైన నిత్యజీవము మరియు దేవుని రాజ్యము అను వాటిని మనము స్వతంత్రించుకొందుము.

> *యేసు వారితో ఇట్లనెను - (ప్రపంచ) పునర్జన్మయందు మనుష్య కుమారుడు తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండునపుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురు. నా నామము నిమిత్తము అన్న దమ్ములనైనను అక్కచెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లలనైనను భూములనైనను ఇండ్లనైనను విడిచి పెట్టిన ప్రతివాడును నూరురెట్లు పొందును ఇదిగాక నిత్య జీవమును స్వతంత్రించుకొనును. మత్తయి 19:28,29*

> *అప్పుడు రాజు తన కుడి వైపున ఉన్నవారిని చూచి - నా తండ్రి చేత ఆశీర్వదింప బడినవారలారా, రండి లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి.*
> *మత్తయి 25:34*

> *అయితే - నేను నీ శత్రువులను నీ పాదములకు పాదపీఠముగా చేయు వరకు నా కుడిసార్శ్వమున కూర్చుండుము అని దూతలలో ఎవనినిగూర్చియైనయెప్పుడైనను చెప్పెనా? వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?*
> *హెబ్రీ. 1:13,14*

పరలోకమందలి దూతలు ఇప్పుడు మనకు పరిచారము చేయుచున్నారు. ఏల యనగా మనము రక్షణను స్వతంత్రించుకొనబోవుచున్నాము. రక్షణ అనగా క్షేమము లేక భద్రత. కావున, రక్షణను స్వతంత్రించుకొనుటయనగా మన ఆత్మల క్షేమమును మనము మన కొరకు పొందుదుము. "మరణము వరకు నమ్మకముగా" ఉండునట్లు ప్రేరేపించుటకు, నరకము తప్పించుకొని పరలోకము వెళ్ళుదుము అను భావన కేవలము సరిపోదు. చేతనముగా కాని అచేతనముగా కాని మన శైశవము నుండియు మన అవసరతలను తీర్చుకొనుటకు మార్గములను, సాధనములను అన్వేషించు చున్నాము. మనమింకను వెదుకుచునేయున్నాము. గాన, మన స్వాభావిక అవసరతలను తీర్చుటకైన ఒక పథకమును మన యుగాంత దృక్పథము తప్పక కలిగి యుండవలసియున్నది. అట్లుకాని యెడల, దేవుని నుండి తొలగిపోయి మరె క్కడైనను సంతృప్తి పరచుకొనచూచుచుందుము. మన మొదటి తప్పు యొద్దనే మనకు ఒక అబద్ధ పథకమును అనుగ్రహించుటకు సాతాను కనిపెట్టు చుండును. ఈ క్రింది లేఖనములో మన నిత్య మహిమతో క్రీస్తునందున్న రక్షణను పౌలు సంయోగము చేయుచున్నాడు.

> *అందుచేత ఏర్పరచబడినవారు నిత్యమైన మహిమతో కూడ క్రీస్తు యేసునందలి రక్షణ పొందవలెనని నేను వారికొరకు సమస్తము ఓర్చుకొనుచున్నాను. 2 తిమోతి 2:10*

మనము పొందబోవు మహిమ ఏదనగా మనము ప్రియులైన వారిగా దైవత్వము చేత దృష్టింపబడునట్టి స్థితిని సాధించుట. నిత్యము అనగా మన స్థితి ఎన్నడును అంతము కాదు. సాధించుటకైన మన అవసరతను సంతృప్తిపరచు స్థితిని మనము పొందుదుము. అలాగే ఇతరులచే ఆ స్థితిలో మనము అంగీకరింపబడుదుము. అది భద్రమైనది ఏలయనగా అది ఎన్నటికిని అంతము కాదు; కావున, నిత్య మహిమ. క్రీస్తునందున్న రక్షణ యొక్క యుగాంతపు పొడిగింపు సాధన, సాంఘీకంగీకారము మరియు భద్రత అను అవసరతలను తీర్చును.

రాబోవు పాఠములలో నిత్య జీవమును, దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనుట అనగా వాటి భావములను మనము చర్చించుదుము. మన యొక్క మహిమాన్వితమైన పునరుత్థాన శరీరములో మరియు మన స్వాస్థ్యముతో పాటు మన దత్త పుత్రత్వపు పరిపూర్తి అనునవి భద్రత, సాంఘీకంగీకారము మరియు సాధన అను మన స్వాభావిక అవసరతలను సంతృప్తిపరచునని చెప్పుటతో ప్రస్తుతమునకు సరిపెట్టుకొందుము. మనమెక్కడ నుండి వచ్చితిమో అక్కడ నిత్యము జీవించుటకు అక్కడికి తిరిగివెళ్ళు సహజావసరత మనము కలిగియున్నాము.

ఈ క్రింది ఆశీర్వాదములు యోహాను యొక్క ప్రత్యక్షతలోనివి. అవి జయించు క్రైస్తవులు పొందబోవునట్టివని ఆత్మ చెప్పుచున్నాడు. మనము వాటన్నటిని ఒకటిగా సంయోగపరచినట్లైన మన స్వాస్థ్యము యొక్క సమ్మేళన రూపమును మనము పొంద గలము. మన పునరుత్థానము తర్వాత కూడా మనము కలిగియుండు అవసరతలను సంతృప్తిపరచు ఈ బహుమానముల నుండి ఒక స్పష్టమైన లక్ష్యమును మనము కలిగియుండగలము. భౌతిక మరణము, పునరుత్థానము మరియు తీర్పు తరువాత మన భద్రత గూర్చి దేవుని రాజ్యములో మన కార్యములు మరియు సాధనను గూర్చి మనకొకలక్ష్యముండుట అవసరమైయున్నది. ఈ అవసరతలను తీర్చు ప్రణాళికను శాస్త్రజ్ఞులు రూపొందించవలెనని అనేకులు వారి వైపు చూచుచున్నారు. ఏలయనగా, వాటిని మనము ఈ లోకములో పొందలేము: అది గతించిపోవుచున్నది (1 కొరింథీ. 7:31).

> *చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్నమాట వినునుగాక. జయించువానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్ష ఫలములు భుజింప నిత్తును. (భద్రత) ప్రకటన. 2:7*

> *సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక. జయించువాడు రెండవ మరణమువలన ఏ హానియుచెందడు. (భద్రత). ప్రకటన. 2:11*

*సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక. జయించు వానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును. మరియు అతనికి తెల్లరాతి నిత్తును ఆ రాతిమీద చెక్కబడిన యొక క్రొత్త **పేరుండును** పొందిన వానికే గాని అది మరి యెవనికిని తెలియదు. (సాధన). ప్రకటన. 2:17*

*నేను నా తండ్రివలన అధికారము పొందినట్టు జయించుచు, అంతమువరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి **జనులమీద అధికారము** ఇచ్చెదను. అతడు ఇనుప దండముతో వారిని ఏలును వారు కుమ్మరివాని పాత్రలవలె పగుల గొట్టబడుదురు మరియు అతనికి **వేకువ చుక్కను** ఇచ్చెదను. సంఘములతో ఆత్మ చెప్పు చున్న మాట చెవి గలవాడు వినుగాక. (సాధన) ప్రకటన. 2:26-28*

*జయించువాడు అలాగున **తెల్లని వస్త్రములు ధరించుకొనును** జీవ గ్రంథములో నుండి అతని పేరెంతమాత్రమును తుడుపు పెట్టక. నా తండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును. (సాంఘీకంగీకారము) ప్రకటన. 3:5*

*జయించు వానిని **నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను** అందులో నుండి వాడు ఇకమీదట ఎన్నటికిని వెలుపలికిపోడు. మరియు నా దేవుని పేరును, పరలోకములో నా దేవుని యొద్దనుండి దిగి వచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణపు పేరును, నా క్రొత్త పేరును వానిమీద వ్రాసెదను. (భద్రత, సాధన, సాంఘీకంగీకారము) ప్రకటన. 3:12*

*నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని **నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండ** నిచ్చెదను. (స్వాస్థ్యమును పొందిన దేవుని పునరుత్థానకుమారులు) ప్రకటన. 3:21*

సాతానును జయించువానికి దేవుడు ఈ గొప్ప స్వాస్థ్యమును వాగ్దానము చేసెను (రోమా 13:14; కొలొస్స. 2:23). క్రైస్తవులయిన మనము యేసు రక్తమునందలి విశ్వా సము ద్వారాను, వాక్యమును గూర్చిన సాక్ష్యంద్వారా జయించగలము మరియు మరణ మువరకు మన ప్రాణములను మనము ప్రేమించు వారముకాము (ప్రకటన. 12:11). మనము జయించి తీరాలి!

## చర్చ కోసం ప్రశ్నలు

1. మనుష్యులందరికిని యేసు ఎట్లు సీయోను రాయియై యున్నాడు?
2. విజయవంతమైన పునరుత్థానమును పొందగోరిన యెడల మనము మరణించి నప్పుడు ఎవరితో సహవాసము కలిగియుండవలెను?
3. తీర్పులో సమస్తమును క్షేమకరముగానే యుండుననుటకు మనము మరణించిన తరువాత మొదటిజాడ ఏమై యుండును?
4. దేవుని ప్రజలు సత్క్రియలయందాశక్తి ఏల కలిగి యుండవలెను?
5. ఏలాటి ప్రేమను మనము కలిగియున్నామో దానిపై తీర్పు ఎట్లు ఆధారపడి ఉండుననియు శ్రేష్ఠమైన మన ప్రేమను గూర్చి తీర్పులో మనక్రియలు ఎట్లు వెల్లడిచేయునో వివరింపుము?
6. తీర్పులో విశ్వాసులైన క్రైస్తవుల కొరకు పరిపూర్తి చేయబడునదేమి?
7. మనము దేవుని కుమారులమై యున్నందున ఏ ఇతర ఆశీర్వాదములను పొంద అర్హులము?
8. మనమిప్పుడు అనుభవించుచున్న స్వాస్థ్యమును వివరింపుము?
9. మనము పొంద నిరీక్షించు స్వాస్థ్యమును వివరింపుము?
10. మన నిత్య స్వాస్థ్యమును గూర్చి మనము ఎరిగి యుండవలసిన అవశ్యకత ఏమి?
11. విశ్వాసులైన క్రైస్తవులు దేనిని స్వతంత్రించుకొందురని లేఖనములు స్పష్టముగా చెప్పుచున్నవి?
12. రక్షణయను స్వాస్థ్యమును పొందబోవు వారికి పరిచారము చేయువారు ఎవరు?
13. "రక్షణ" అను పదము యొక్క భావమేమి?
14. క్రీస్తునందలి రక్షణ నిత్య మహిమతో ఎట్లు కలియును?
15. నిత్యమహిమ ఎట్లు మన స్వాభావిక అవసరతలను తీర్చును?
16. యోహాను ప్రకటన నుండి జయించువారికీయబడు ఆశీర్వాదములను క్లుప్తీకరించు ఒక పేరా వ్రాయుము?